TG/TEL/25/A3731

నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-262 | పేజీలు:-4 | ఆదివారం 06-09-2026

Hydrabab | Editer name : varudu sujatha | volume:01, | issue:262 | pages:04 | Sunday - 06-09-2026

పాకిస్థాన్‌లో అతిపెద్ద స్కామ్ మంత్రి నఖ్వీ వ్యాఖ్యలతో రాజకీయ ప్రకంపనలు!

- దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్‌ను బయటపెట్టానన్న పాక్ అంతర్గత మంత్రి
- 21 ఏళ్లుగా న్యాయమూర్తులు, నేతలు లంచాలు తీసుకున్నారని ఆరోపణ
- నఖ్వీ వ్యాఖ్యల వెనుక సైన్యాధిపతి అండ ఉందనే ఊహాగానాలు
- మంత్రివర్గ సహచరుడిపైనే పాక్ రక్షణ మంత్రి విమర్శలతో బయటపడ్డ విభేదాలు
- ప్రభుత్వాన్ని బలహీనపరుస్తున్నారంటూ నఖ్వీ రాజీనామాకు విపక్షాల డిమాండ్

పాకిస్థాన్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు రేగాయి. దేశ చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణాన్ని తాను బయటపెట్టినట్లు అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి మొహ్సిన్ నఖ్వీ చేసిన వ్యాఖ్యలు అధికార వర్గాల్లోని విభేదాలను బట్టబయలు చేశాయి. న్యాయమూర్తులు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నాయకులు, బ్యాంకర్లు ఈ స్కామ్‌లో భాగస్వాములుగా ఉన్నారని, గత 21 ఏళ్లుగా లంచాలు చేతులు మారాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యల వెనుక సైన్యం, - మిగతా 2 లో

ఇరాన్‌ను ఎలా ఒత్తిడికి గురిచేయాలి? కొత్త ఆలోచనలు కోరిన అమెరికా

- నిఘా విశ్లేషకులకు సెంట్‌కామ్ ఈ-మెయిల్
- వినూత్న ఆలోచనలు పంపాలని సూచన
- వైమానిక దాడులపై సందేహాలు
- భూగర్భ కేంద్రాలపై దాడి క్లిష్టమని అంచనా
- చర్చలకు ఇరాన్‌ను తీసుకురావడమే అమెరికా లక్ష్యం

ఇరాన్‌పై మరింత ఒత్తిడి పెంచేందుకు వినూత్న మార్గాలను సూచించాలని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తమ నిఘా విశ్లేషకులను కోరినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ప్రస్తుత వ్యూహాలతో అధ్యక్షుడు - మిగతా 2 లో

నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే బాస్

- తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు
- 7 పేజీలతో నివేదికను పీసీసీ చీఫ్ కు అందించిన జగ్గారెడ్డి
- అందరి నుంచి అభిప్రాయాలను సేకరించి నివేదికను తయారు చేశామన్న జగ్గారెడ్డి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత - మిగతా 2 లో

సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?

రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సమస్యలను గాలికొదిలేసి వేడుకలు జరుపుకుంటున్నారంటూ హరీశ్ విమర్శ
- ప్రభుత్వం కుంభకోణాలమయం అయిందని ఆరోపణ

కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత,- మిగతా 2 లో

కొండా సురేఖ రాఖీ కట్టడంపై సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే...!

- బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యక్తిగత విమర్శలు
- కొండా సురేఖ రాఖీ కడితే గౌరవించాను, అదే నా సంస్కారం అంటూ వ్యాఖ్య
- సొంత చెల్లి రాఖీ కట్టకుండా కేటీఆర్ అమెరికాకు పారిపోయారని విమర్శ
- ఆస్తుల్లో వాటా అడుగుతుందని చెల్లిని తరిమేశారని సంచలన వ్యాఖ్యలు

2లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ, మాజీ మంత్రి కొండా సురేఖతో రాఖీ కట్టించుకోవడంపై స్పందించారు. తనకు సంస్కారం ఉందని, అందుకే ఆమెను గౌరవించి

నిరుద్యోగ సంక్షోభం మోదీ సర్కార్‌కు పెనుసవాల్

- పరీక్ష పత్రాల లీక్‌పై యువత ఆగ్రహం.. కేంద్ర మంత్రి రాజీనామా
- దేశంలో తీవ్రమవుతున్న నిరుద్యోగ సంక్షోభంపై నిపుణుల ఆందోళన
- విద్యా వ్యవస్థ వైఫల్యం, పడిపోతున్న ఉపాధి అవకాశాలు
- మోదీ సర్కార్‌కు దీర్ఘకాలిక సవాల్‌గా మారిన యువత అసంతృప్తి

పరీక్ష పత్రాల లీకేజీ ఉదంతాలపై దేశవ్యాప్తంగా యువత నిరసనలతో అట్టుడగడంతో, గత నెలలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామంతో మోదీ

ఆలస్యం చేస్తే చాలా కష్టం



- జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్.. పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!
- ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు
- రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం
- దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు
- గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం

దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం - మిగతా 2 లో

అయోధ్య నిధుల కేసులో సాధువుల ప్రమేయం లేదు

- అయోధ్య నిధుల దుర్వినియోగం కేసులో సాధువుల ప్రమేయం లేదని వెల్లడి
- సిట్ ప్రాథమిక నివేదికలో ఈ విషయం స్పష్టమైందన్న ముఖ్యమంత్రి
- యూపీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే విపక్షాల కుట్ర అని ఆరోపణ

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయ విరాళాల దుర్వినియోగం ఆరోపణల- మిగతా 2 లో

'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- జల్ జీవన్ మిషన్ కింద అమలవుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు
- తీరప్రాంతాల్లోని 33 లక్షల మందికి సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం
- నిర్దేశిత వ్యవధిలోనే నిర్మాణాలను పూర్తి చేయాలన్న పవన్

జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు - మిగతా 2 లో

నైతిక విలువలతోనే సంపూర్ణ విద్యా వికాసం

మంత్రి లోకేశ్‌తో చాగంటి కోటేశ్వరరావు

- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో చాగంటి కోటేశ్వరరావు భేటీ
- నైతిక విలువలతో కూడిన విద్య ఆవశ్యకతపై కీలక చర్చ
- విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ప్రభుత్వ పాఠశాలల్లో నైతిక విలువల బోధనపై సమీక్ష

ప్రముఖ ప్రవచనకర్త, నైతిక విలువల సలహాదారు బ్రహ్మశ్రీ - మిగతా 2 లో

వాళ్లది విధ్వంసం మాది పునర్నిర్మాణం

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు
- గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్న సీఎం
- రెండేళ్లలో రూ.1.49 లక్షల కోట్ల సంక్షేమం, రూ.30,607 ఉద్యోగాలు అందించామని వెల్లడి
- అమరావతి, పోలవరం పూర్తి చేసి తీరతామని స్పష్టం చేసిన చంద్రబాబు
- విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా ట్రిపుల్ ఇంజన్ గ్రోత్ వ్యూహంతో సమగ్రాభివృద్ధి
- సంక్షేమం ఆగదు, అభివృద్ధీ ఆగదన్న చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం నాడు శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనను "విధ్వంసం"గా అభివర్ణిస్తూ, తమ ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్నది

‘అమరజీవి జలధార’ గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

మొదటిపేజీ తరువాయి – ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తీరప్రాంతాల్లోని దాదాపు 33 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు పవన్ వివరించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలోనే కీలక నిర్మాణాలను పూర్తి చేసి, ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తీరప్రాంత ప్రజల తాగునీటి భద్రతను నిర్ధారించడంలో జల్ జీవన్ మిషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొనియాడారు.

నైతిక విలువలతోనే సంపూర్ణ విద్యా వికాసం

మొదటిపేజీ తరువాయి – చాగంటి కోటేశ్వరరావు మంగళవారం రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉండవల్లిలోని మంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో.. విద్యా వ్యవస్థలో నైతిక విలువల ప్రాముఖ్యత, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే అంశాలపై వీరిద్దరి మధ్య కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులను సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దాలంటే నైతిక విలువలతో కూడిన విద్య అందించడం ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. చిన్నతనం నుంచే పిల్లల్లో మానవతా విలువలు, క్రమశిక్షణ, నైతికత వంటి గుణాలను పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన మంత్రికి వివరించారు. కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సంపూర్ణ వికాసం దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో చాగంటి కోటేశ్వరరావు దిశానిర్దేశంలో రూపొందించిన నైతిక విలువల పాఠ్యాంశాలను ‘నో బ్యాగ్ డే’ రోజున బోధిస్తున్న సంగతి తెలిసిందే. నైతిక విలువలతో కూడిన విద్య ద్వారానే సమగ్ర విద్యా వికాసం సాధ్యమని నమ్మిన ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వామి కావడం పట్ల చాగంటి సంతోషం వ్యక్తం చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి లోకేశ్ స్వయంగా చాగంటి గారిని కారు వద్దకు వచ్చి వినయపూర్వకంగా సాగనంపారు.

నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే బాస్

మొదటిపేజీ తరువాయి – విభేదాలు, వర్గపోరు అంశంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ పరిశీలకుడు జగ్గారెడ్డి తన సమగ్ర నివేదికను సిద్ధం చేశారు. మొత్తం 7 పేజీలతో కూడిన ఈ రిపోర్టును సీల్డ్ కవర్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు ఆయన అందజేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణలు, వర్గ విభేదాలపై గత పది రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇరువర్గాలు, స్థానిక నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను సేకరించినట్లు జగ్గారెడ్డి తెలిపారు. ఆ వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నివేదికను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... ఏ నియోజకవర్గానికైనా స్థానిక ఎమ్మెల్యేనే ‘ఫస్ట్ బాస్’ అని, ఆ తర్వాతి స్థానంలోనే ఎంపీ, మంత్రులు ఉంటారని స్పష్టం చేశారు. అలాగే మూడో ప్రాధాన్యత డీసీసీ అధ్యక్షుడికి ఉంటుందని వ్యాఖ్యానించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సంబంధించిన వివాదాలు, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచామని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు ప్రధాన స్తంభాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్ కు భారీ వర్ష సూచన.. ఎల్లో అలర్ట్ జారీ

మొదటిపేజీ తరువాయి – లేకుండా కురుస్తున్నాయి. వీటి ప్రభావంతో నేడు హైదరాబాద్ నగరం వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు నగర ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం రోజంతా మేఘావృతమై ఉంటుందని, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిన్న హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వర్షం ముంచెత్తింది. గడిచిన 24 గంటల్లో కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 18.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా... వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రోడ్లపైకి వస్తున్న వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఆలస్యం చేస్తే చాలా కష్టం

మొదటిపేజీ తరువాయి – ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

అయోధ్య నిధుల కేసులో సాధువుల ప్రమేయం లేదు

మొదటిపేజీ తరువాయి – కేసులో సాధువులు, సంతుల ప్రమేయం ఏమీ లేదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన ప్రాథమిక నివేదికలో ఈ విషయం వెల్లడైందని ఆయన మంగళవారం పేర్కొన్నారు. ఈ అంశంపై సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లు కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాద్ధాంతం చేస్తున్నాయని యోగి ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. అసెంబ్లీలో నిర్ణీత ఎజెండాపై చర్చ జరపకుండా, సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించడం అప్రజాస్వామికమని, రాజ్యాంగ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని విపక్షాలు ప్రకటించడంతో ఈ వివాదం మరోసారి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసు విచారణ నిమిత్తం ఐజీ కిరణ్ నేతృత్వంలో నూతన సిట్‌ను ఏర్పాటు చేసినట్లు జూలై 27న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు విన్నవించింది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు బృందం ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

వాళ్లది విధ్వంసం, మాది పునర్నిర్మాణం

మొదటిపేజీ తరువాయి – “పునర్నిర్మాణం” అని స్పష్టం చేశారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, సంస్థలను నిర్వీర్యం చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో చేపట్టిన దిద్దుబాటు చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను ఆయన సమగ్రంగా వివరించారు.

గత ఐదేళ్లది విధ్వంసం.. మాది పునర్నిర్మాణం

2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇది ఒక నిశ్శబ్ద విప్లవం అని చంద్రబాబు అభివర్ణించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయని, స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి కూడా లేదని అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన ప్రారంభమైందని, అమరావతిని ఆపేసి, పోలవరాన్ని నిర్వీర్యం చేసి, పారిశ్రామికవేత్తలను తరిమికొట్టి “బ్రాండ్ ఆంధ్రప్రదేశ్”ను పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు అనునిత్యం శ్రమిస్తున్నామని తెలిపారు.

విభజన నష్టం కంటే విధ్వంసమే ఎక్కువ

2014లో రాష్ట్ర విభజన బాధాకరమైనప్పటికీ, 2019-24 మధ్య జరిగిన విధ్వంసం అంతకంటే భయంకరమైన మానసిక వేదనను మిగిల్చిందని చంద్రబాబు అన్నారు. విభజన సమయంలో 58% జనాభాకు 46% వనరులే వచ్చాయని, అయినా ఐదేళ్లలో కష్టపడి ఆర్థిక వ్యవస్థను ఒక దారికి తెచ్చామని గుర్తుచేశారు. కానీ, గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నాశనం చేసిందని, అధికారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అగమ్యగోచర స్థితిలోకి నెట్టిందని విమర్శించారు.

ఆర్థిక గమనం.. రాష్ట్రాల మధ్య వ్యత్యాసం

గత ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం విపరీతంగా పెరిగిపోయిందని చంద్రబాబు అంకెలతో సహా వివరించారు. “2014-15లో తెలంగాణ, ఏపీ మధ్య తలసరి ఆదాయ వ్యత్యాసం రూ.30,201గా ఉండేది. మా ఐదేళ్ల పాలనలో దాన్ని రూ.25,000కు తగ్గించగలిగాం. కానీ, 2019-24 మధ్య కాలంలో ఈ వ్యత్యాసం ఏకంగా రూ.1,06,854కు పెరిగిపోయింది. ఒకవేళ 2014-19 మధ్య సాధించిన 13.5% వృద్ధిరేటు కొనసాగి ఉంటే, రాష్ట్రానికి అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చేది. అప్పుడు అప్పులు చేయాల్సిన అవసరం ఉండేది కాదు” అని ఆయన విశ్లేషించారు.

అప్పుల ఊబిలోంచి బయటపడేస్తున్నాం

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచిందని, నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఏపీ ‘జీరో డెట్ సస్టైనబిలిటీ’ స్థితికి చేరిందని, అంటే అప్పు పుట్టని దుస్థితికి వచ్చిందని చంద్రబాబు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న రూ.48,616 కోట్ల బిల్లుల్లో ఇప్పటికే రూ.29,000 కోట్లకు పైగా చెల్లించామని, ఉద్యోగుల బకాయిలు రూ.30,849 కోట్లు క్లియర్ చేశామని వివరించారు. అధిక వడ్డీలకు తీసుకున్న రూ.50,000 కోట్ల విలువైన 370 రుణాలను పునఃసమీక్షించి (రీ-నెగోషియేట్), ఏటా రూ.1,100 కోట్ల చొప్పున మొత్తం రూ.8,269 కోట్ల ఆదా చేశామన్నారు. నిధులు పక్కదారి పట్టడంతో నిలిచిపోయిన 86 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి, రూ.29,890 కోట్లు డ్రా చేయగలిగామని తెలిపారు.

సంక్షేమానికి పెద్దపీట.. అభివృద్ధికి బాటలు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ హామీలను నెరవేర్చడంలో వెనకడుగు వేయలేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత రెండేళ్లలో సంక్షేమ పథకాల కోసం రూ.1,49,401 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద రూ.68,296 కోట్లు, తల్లికి వందనం కింద రూ.20,210 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.8,724 కోట్లు అందించామన్నారు. దీంతో పాటు, రెండేళ్లలో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 15,941 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ చేపట్టామని గుర్తుచేశారు.

4, కుటుంబ సాధికారతతో పేదరిక నిర్మూలన

సంక్షేమం అంటే కేవలం డబ్బులు ఇవ్వడమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ‘కుటుంబ సాధికారత మిషన్’ ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యానికి (ఞ్రా) ప్రజల భాగస్వామ్యాన్ని (ూవశీజూశ్రీవ'ం ూఖఱీవఅవతీంష్ట్రఱజూ) జోడించి ‘ూ4’ అనే నూతన విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. ‘మార్గదర్శి బంగారు కుటుంబం’ (వీడీఖ 10-20) పథకం కింద సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న 10% మంది, వెనుకబడిన 20% కుటుంబాలను దత్తత తీసుకుని వారిని ఆర్థికంగా పైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

అమరావతి, పోలవరం పూర్తి చేసి తీరతాం

అమరావతి ప్రజల రాజధాని అని, అది ఒక సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు అని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఫేజ్-1 పనుల కోసం ఇప్పటికే రూ.41,000 కోట్లకు పైగా నిధులు సమీకరించామని, త్వరలోనే పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును మార్చి నాటికి పూర్తిచేసి ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని ప్రకటించారు. దీనికోసం రూ.12,157 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.

మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ట్రిపుల్ ఇంజన్ వ్యూహం

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ‘డబుల్ ఇంజన్ సర్కార్ – ట్రిపుల్ ఇంజన్ గ్రోత్’ వ్యూహాన్ని అనుసరిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని మూడు ఆర్థిక రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు.

1. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (ఎజు=): పోర్ట్ ఆధారిత తయారీ, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ, డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చేస్తారు. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో 10 లక్షల ఉద్యోగాలు లక్ష్యం.

2. అమరావతి ఎకనామిక్ రీజియన్ (ూాజు=): పరిపాలన, నాలెడ్జ్ క్యాపిటల్‌గా, ఏఐ, క్వాంటం, డేటా సెంటర్ల కేంద్రంగా తీర్చిదిద్దుతారు. రూ.6-8 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం.

3. తిరుపతి ఎకనామిక్ రీజియన్ (ంజు=): స్పేస్, డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, రెన్యువబుల్ ఎనర్జీ హబ్‌గా అభివృద్ధి చేస్తారు. రూ.10-12 లక్షల కోట్ల పెట్టుబడులతో 10 లక్షల ఉద్యోగాలు లక్ష్యం.

ముందున్న సవాళ్లు.. భవిష్యత్ ప్రణాళిక

రాష్ట్ర సొంత ఆదాయంలో 98% ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతోందని, ఇది కర్ణాటక (28%), తెలంగాణ (44%)తో పోలిస్తే చాలా అధికమని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాన్ని పెంచుకుంటూ, ఖర్చులను అదుపు చేస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. పిపిపి, వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎ+ఖీ) ద్వారా మూలధన వ్యయాన్ని పెంచుతామని తెలిపారు. అంతిమంగా రాష్ట్రాన్ని ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజంగా తీర్చిదిద్ది, ‘స్వర్ణాంధ్ర విజన్ 2047’ సాధించడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

కొత్త పింఛన్లకు గ్రీన్ సిగ్నల్ 2.25 లక్షల మంది అకౌంట్‌లోకి డబ్బులు

మొదటిపేజీ తరువాయి – పంపిణీని ఆగస్టు 15 నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. తొలి దశలో సుమారు 2.25 లక్షలకుపైగా అర్హులకు కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించనున్నారు. అదే సమయంలో జిల్లాల్లో ఇన్‌చార్జి మంత్రులు లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేసేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత శాఖలు ఇప్పటికే మార్గదర్శకాలను సిద్ధం చేశాయి. ప్రభుత్వ అంచనాల ప్రకారం రాష్ట్రంలో 2,25,599 మంది కొత్త అర్హులైన లబ్ధిదారులకు ఈ విడతలో పింఛన్లు మంజూరు కానున్నాయి. సామాజిక భద్రతను మరింత విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, బీడీ రేకేదార్లు, హెచ్ఐవీ-ఏఆర్టీ బాధితులు, ఫైలేరియా రోగులు, డయాలసిస్ పేషెంట్లు సామాజిక భద్రత పింఛన్లు పొందుతున్నారు. వీరితో పాటు తలసీమియా మరియు సికిల్ సెల్ అనీమియా బాధితులను కూడా పింఛన్ పథకంలో చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొత్తగా మరిన్ని వర్గాలకు ఈ పథకం ప్రయోజనం అందనున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త లబ్ధిదారుల చేర్పు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు మొత్తం 1,23,625 మంది కొత్త లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేసినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో 82,625 మంది వృద్ధాప్య పింఛన్, 19,044 మంది వితంతు పింఛన్, 13,830 మంది హెచ్ఐవీ-ఏఆర్టీ బాధితులు, 6,996 మంది డయాలసిస్ రోగులు, 982 మంది దివ్యాంగులు ఉన్నారు. తాజా ఆదేశాల నేపథ్యంలో అర్హుల గుర్తింపు ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇటీవల నిర్వహించిన కుల గణన (సీపెక్ సర్వే) ద్వారా సేకరించిన సమాచారం, అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలు (ూ౧+ం) అందించిన వివరాలను ఆధారంగా తీసుకుని లబ్ధిదారుల ఎంపిక చేపడుతున్నారు. ఈ ప్రక్రియను సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (రాజు‌ఞా) అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ఆగస్టు 15 నుండి ప్రారంభమయ్యే చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎంతవరకు విజయవంతమవుతుంది?

చాలా విజయవంతమవుతుంది

మధ్యస్థంగా విజయవంతమవుతుంది

తక్కువ విజయవంతమవుతుంది

విజయవంతం కాదు

నిరుద్యోగ సంక్షోభం మోదీ సర్కార్‌కు పెనుసవాల్

మొదటిపేజీ తరువాయి – ప్రభుత్వం తాత్కాలికంగా సంక్షోభం నుంచి గట్టెక్కినప్పటికీ, యువతలో పేరుకుపోతున్న అసంతృప్తి భవిష్యత్తులో ప్రభుత్వానికి దీర్ఘకాలిక సవాల్‌గా మారనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు అంతర్జాతీయ వార్తా సంస్థ బీబీసీ ఓ కథనం వెలువరించింది. లీకేజీ కేసుల విచారణ నిమిత్తం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని, పరీక్షా వ్యవస్థలో సంస్కరణల కోసం టెక్ నిపుణుడు నందన్ నీలేకని నేతృత్వంలో కమిటీని నియమిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. అయినప్పటికీ, తగిన ఉపాధి అవకాశాలు కల్పనలోనూ, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యంతో కూడిన విద్యను అందించడంలోనూ విఫలమవుతున్న ప్రస్తుత వ్యవస్థపై యువతలో అసహనం పెరుగుతోంది. వారి ఆందోళనలను నివృత్తి చేయడానికి ప్రభుత్వం మరింత నిర్మాణాత్మకమైన ప్రయత్నాలు చేయాల్సి ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రముఖ ఆర్థికవేత్త సంతోష్ మెహ్రోత్రా బీబీసీతో మాట్లాడుతూ, “గత దశాబ్ద కాలంలో కార్మిక మార్కెట్ స్థితిగతులు క్షీణించాయి. వ్యవసాయేతర ఉద్యోగాల సృష్టి మందగించడంతో పాటు, వాస్తవ వేతనాలు కూడా స్తంభించిపోయాయి” అని వెల్లడించారు. బలహీనమైన ఆర్థిక వ్యవస్థ వల్ల ఉద్యోగాలకు గిరాకీ పెరగడం లేదని, మరోవైపు మన విద్యా వ్యవస్థ సైతం నాణ్యమైన మానవ వనరులను అందించడంలోవెనుకబడి ఉందని ఆయన విశ్లేషించారు. అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ ‘స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా 2026’ నివేదిక ప్రకారం, ప్రస్తుతం పట్టభద్రుల్లో నిరుద్యోగిత రేటు గత 25 ఏళ్ల నాటి తరహాలోనే 35-40 శాతం వద్ద కొనసాగుతోంది. అయితే, పెరిగిన జనాభా దృష్ట్యా సమస్య తీవ్రత మరింత అధికంగా కనిపిస్తోంది. 2023 నాటికి 67 శాతం మంది గ్రాడ్యుయేట్లకు సరైన ఉపాధి లేదని ఈ నివేదిక స్పష్టం చేసింది. అదేవిధంగా, జీడీపీలో తయారీ రంగం వాటా 17 శాతం నుంచి 14 శాతానికి తగ్గడం, కృత్రిమ మేధ (ఏఐ) రాకతో ఐటీ రంగంలో నియామకాలు మందగించడం ఈ సంక్షోభాన్ని మరింత జఠిలం చేస్తున్నాయి. కేవలం ఏసీ కార్యాలయాల్లోని ఉద్యోగాలనే ఆశించకుండా, నైపుణ్యం ఆధారిత వృత్తులైన ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్ వంటి పనులను కూడా చేపట్టేందుకు యువత సిద్ధపడాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుత యువత తమ తల్లిదండ్రుల కంటే మెరుగైన జీవన ప్రమాణాలను పొందలేని పరిస్థితులు నెలకొన్నాయని, ఇది దేశానికి పెను ముప్పుగా పరిణమించకుండా మోదీ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పాకిస్థాన్‌లో అతిపెద్ద స్కామ్.. మంత్రి నఖ్వీ వ్యాఖ్యలతో రాజకీయ ప్రకంపనలు!

మొదటిపేజీ తరువాయి – పౌర ప్రభుత్వానికి మధ్య పెరుగుతున్న ఘర్షణ వాతావరణమే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. విలేకరులతో మాట్లాడుతూ.. ఈ కుంభకోణంలో బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని నఖ్వీ హెచ్చరించారు. అయితే, ఆయన ఎవరి పేర్లనూ బయటపెట్టలేదు. కొద్ది రోజుల క్రితం కూడా ఆయన పాకిస్థాన్ పాలనా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వ్యాఖ్యానించారు. ఇది పౌర ప్రభుత్వంపై చేసిన విమర్శలుగానే అందరూ భావించారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్‌గా కూడా ఉన్న నఖ్వీకి, ఆ దేశ సైన్యాధిపతి ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరుంది. ఆయన చేసిన ఆరోపణలు పౌర సంస్థలను లక్ష్యంగా చేసుకున్నవే తప్ప, సైన్యం ప్రస్తావన ఎక్కడా లేకపోవడం గమనార్హం. నఖ్వీ వ్యాఖ్యలపై ప్రభుత్వంలోనే వ్యతిరేకత వ్యక్తమైంది. రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, నఖ్వీపై బహిరంగంగా విమర్శలు గుప్పించారు. ఆయన కేబినెట్, పార్లమెంట్ సమావేశాలకు సరిగా హాజరు కావడం లేదని, ముందు తన సొంత మంత్రిత్వ శాఖ, పీసీబీలో సంస్కరణలు చేపట్టాలని చురకలు అంటించారు. మరోవైపు నఖ్వీ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచేలా ఉన్నాయంటూ ‘పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ’ (పీపీపీ) ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ప్రాంతీయ దౌత్య వ్యవహారాల్లో, ముఖ్యంగా ఇరాన్‌తో మధ్యవర్తిత్వ చర్చల్లో నఖ్వీ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరించడం సైనిక నాయకత్వంతో ఆయనకున్న సాన్నిహిత్యాన్ని సూచిస్తోంది. ప్రస్తుత పరిణామాలు అధికార వర్గాల్లోని తీవ్ర విభేదాలను సూచిస్తున్నాయా? లేక అంతర్గత ఒత్తిడి వ్యూహాల్లో భాగమా? అనే దానిపై పాక్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

కొండా సురేఖ రాఖీ కట్టడంపై సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే...!

మొదటిపేజీ తరువాయి – రాఖీ కట్టించుకున్నానని తెలిపారు. కానీ, కేటీఆర్ మాత్రం సొంత చెల్లితో రాఖీ కట్టించుకోకుండా అమెరికాకు పారిపోయారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ విమర్శలను తనదైన శైలిలో తిప్పికొట్టారు. కేటీఆర్‌ను దుర్మార్గుడిగా అభివర్ణిస్తూ, లక్షల కోట్లు దోచుకుని, ఆస్తిలో వాటా అడుగుతుందనే భయంతోనే సొంత చెల్లిని ఇంటి నుంచి వెళ్లగొట్టారని తీవ్ర ఆరోపణలు చేశారు. సొంత చెల్లికే అన్నం పెట్టని వారు సామాన్య ప్రజలకు ఏం సేవ చేస్తారని ఆయన నిలదీశారు. కేవలం ఇంగ్లీష్ మాట్లాడినంత మాత్రాన కేటీఆర్ మేధావి కాలేరని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ఎవరి చదువు ఎంతో తేల్చుకుందామని సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా రేవంత్ విమర్శలు గుప్పించారు. కేటీఆర్ భయంతోనే కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, ప్రతిపక్ష నేతగా ఎన్నికైనప్పటికీ ఇప్పటివరకు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేదని ఎద్దేవా చేశారు.

సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?

మొదటిపేజీ తరువాయి – మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకుని సంబరాలు చేసుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల తీరు ‘ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే’ అన్న చందంగా తయారైందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న పరిపాలనా విధానాన్ని, ఆయన పనితీరును ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కుంభకోణాలమయంగా మారిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. హామీలు నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తుంటే, బాధ్యతారాహిత్యంగా కేసీఆర్ రాజీనామా చేయాలనడం విడ్డూరంగా ఉందన్నారు. రాజీనామా చేయాల్సింది కేసీఆర్ కాదని, ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డేనని తేల్చిచెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఆవేదన, జీఓ 97 రద్దు, రైతాంగానికి నమ్మకమైన ఉచిత విద్యుత్ సరఫరా వంటి కీలక ప్రజా సమస్యలే ఎజెండాగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ గళమెత్తుతుందని తెలిపారు. సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పూర్తి దిశానిర్దేశం చేస్తారని హరీశ్ రావు స్పష్టం చేశారు.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
ఆదివారం 06-09-2026

సంతాపూర్ లో ఘనంగా పానకాల లక్ష్మీ నరసింహస్వామి జాతర

ప్రకృతి రమణీయతకు ప్రతీకగా సంతాపూర్ పానకాల లక్ష్మీ నరసింహస్వామి జాతర

మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



నిజం న్యూస్ ప్రతినిధి, షాద్ నగర్, ఆగస్టు 05 : కేశంపేట మండలం సంతాపూర్ గ్రామంలోని కొండపై, ప్రకృతి రమణీయమైన అటవీ ప్రాంతం మధ్య కొలువై ఉన్న శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం జాతర, ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటవీ అందాల మధ్య కొండపై వెలసిన పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కేశంపేట మాజీ జడ్పీటీసీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బార్కం యాదయ్య పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేశారు.

కరాటే మాస్టర్లకు గ్లోబల్ ఎక్సెలెన్స్ ఐకాన్ అవార్డ్ తో సన్మానం

నిజం న్యూస్ ప్రతినిధి, బాలానగర్ (జడ్చర్ల) ఆగస్టు 05 : గ్లోబల్ ఎక్సలెన్స్ ఐకాన్ అవార్డ్స్ - 2026 లో భాగంగా మాస్టర్ కేశవ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బాలానగర్ న్యూ పవర్ షోటోకాన్ కరాటే అకాడమీ గ్రాండ్ మాస్టర్ రవికుమార్ శిష్యులు సీనియర్ బ్లాక్ బెల్ట్ మాస్టర్స్ కరూర్ అశోక్, కమ్మదనం సుస్మిత, కేతవత్ గోపాల్ మాస్టర్ లకు బ్రూస్ లీ అవార్డ్ దక్కగా, బ్రౌన్ బెల్ట్ వా . సాగర్ కు స్టార్ కిడ్ అవార్డ్ దక్కడం జరిగిందని వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సినీ నటులు గబ్బర్ సింగ సాయి, మరియు శివమ్ ముఖ్య అతిథులుగా రావడం జరిగిందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో సీనియర్ బ్లాక్ బెల్ట్ నవీన్ మరియు అకాడమీ విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో బండి రమేష్

నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 5: భారత్ నగర్‌లోని గవర్నమెంట్ పబ్లిక్ స్కూల్లో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగ అభివృద్ధికి, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, టెంపుల్ చైర్మన్ మూర్తి, వెంకటేష్ యాదవ్, బాలరాజు, క్రాంతి, రమణ, సంతోష్ తదితరులతో పాటు ఉపాధ్యాయులు రత్నారావు, లక్ష్మీ, రాజారావు మరియు పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ భారీ ఆధ్వర్యంలో భారీ ధర్నా మరియు బాకీ కార్డుల పంపిణీ



నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 5: కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను నిరసిస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ జే పి ఎన్ నగరలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం మరియు బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల మేరకు, గోపరాజు శ్రీనివాస్ రావు, రోజా, బిఎస్ఎన్ కిరణ్, శివరాజ్ ముదిరాజ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి శాసనసభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ మాధవరం కృష్ణ రావు అన్న హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగా , గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి మరియు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సెరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి..
ప్రజలకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి..
ప్రజా సమస్యలను పరిష్కరించాలి..
ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుంది!

తరగతి గదుల్లో విద్యార్థి భవిష్యత్తు..!

విద్యార్థి కేంద్రంగా చట్టాలు.. గురువులకు ఏది గౌరవాలు..!

బట్టీ విద్య, యాంత్రిక విద్యకే ప్రాధాన్యత.. నైతిక విద్యకు విలువేది..!?

సమాజాన్ని ఉద్ధరించే పౌరులు ఎక్కడ..!?

గురువులపైనే శిష్యుల పెత్తనం ఎలా!?

ఉపాధ్యాయ వృత్తికి.. విద్యార్థి లోకానికి నూతన విద్యా విధానం ఎంతో అవసరం .!

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం స్పెషల్..!

మల్దే శ్రీశైలం ???

నవ సమాజ ఉన్నతికి.. దేశ అభ్యున్నతికి పునాదులైన విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదుల్లో తీర్చిదిద్ద బడుతుందన్న సత్యాన్ని ప్రతి ఒక్కరు గుర్తుతెరగాలి. సాంఘిక విలువలకు, కట్టుబాట్లకు, మానవ బంధాలకు పునాదిగా నిలవాల్సిన పాఠశాల విద్య పక్కదారి పడుతోంది.!

విలువలతో కూడిన విద్య బోధన అవసరం ఎంతో పెరిగిపోయింది.! కొన్ని జాతీయ విద్య కమిటీలు, విద్యా కమిషన్లు విద్యార్థి కేంద్రంగా చట్టాలు తీసుకురావడంతో విద్యార్థుల్లోకానికి ఎరలేని స్వేచ్ఛ ఏర్పడింది.! ఆ చట్టాలను విద్యార్థుల భవిష్యత్తుకు, ఉన్నతమైన పౌరులుగా ఎదిగేందుకు అనుకూలంగా మార్చుకోవాల్సింది పోయి దుర్వినియోగం చేసుకుంటున్నారు. విద్యాబుద్ధులు నేర్పే గురువులపైనే తమ పెత్తనాన్ని కొనసాగించేందుకు ఆయుధాలుగా మలుచుకుంటున్నారు..! ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురువులను, వారి వృత్తిని రోజురోజుకు ప్రశ్నార్థకంగా తయారు చేస్తున్నారు.! సన్మార్గంలో నడిపించే ఉపాధ్యాయులను గౌరవించాల్సింది పోయి గౌరవభంగానికి పాల్పడుతూ.. సమాజ నిర్మాణానికి మాయని మచ్చగా మిగిల్చుతున్నారు.!

విద్యార్థి కేంద్రంగా చట్టాలు... ఉపాధ్యాయులకు తిప్పలు..!

ఒకప్పుడు సాంఘిక పరిసరాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు ఉపాధ్యాయులకు ఎంతో గౌరవాన్ని ఇచ్చేవారు. గురువు చెప్పిందే వేదం.. గురువు పలికే మాటలే సత్యం అన్న విధంగా సమాజంలో గుర్తింపు ఉండేది. ఉపాధ్యాయుడు ఒకేసారి 100, మంది వేల మందికి విద్యను బోధించేవాడు. ఉపాధ్యాయుడు అప్పుడు ఆక్టివ్ గా ఉంటే విద్యార్థి పాసివ్ గా ఉండేవాడు. పరిస్థితులను బట్టి అప్పుడున్న విద్యావ్యవస్థను మార్చాల్సిన అవసరం ఏర్పడి విద్యార్థి ఆక్టివ్ గా ఉండాలని... లెర్నర్ సెంటర్ మెథడ్ ను తీసుకొచ్చారు. తద్వారా అన్వేషణ విద్య అనేక రకాల ప్రాజెక్టు విద్యలకు ప్రాధన్యతే ఇచ్చి సాంఘిక నిర్మాణాత్మకమైన విద్యకు ప్రాధాన్యత తగ్గించారు. తద్వారా విద్యార్థులకు చెప్పలేనంత విద్యా స్వేచ్ఛ ఇచ్చినప్పటికీ విద్యార్థులు సరైన మార్గంలో ఉపయోగించుకోవడానికి ప్రయత్నించడం లేదు.! విద్య బోధించే గురువులపైనే వాటిని అస్త్రాలుగా ఉపయోగించుకుంటున్న పలు సంఘటనలు కళ్ళకు కడుతున్నాయి.! ఉపాధ్యాయుడు ఒక జ్ఞాని, లైబ్రరీ అనే విషయాన్ని మర్చిపోతున్నారు! కొంతమంది విద్యార్థులు క్షణికావేశానికి గురై ఉపాధ్యాయులపై దాడులు చేస్తూ సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్నారు.!

బట్టీ విద్య వద్దు.. నైతిక విద్యనే ముద్దు...!

ప్రస్తుతం సాంఘిక సంబంధాలు.. మానవ అనుబంధాలు కరువైన పరిస్థితుల్లో బట్టీ విద్య, యాంత్రిక విద్య కంటే సాంఘిక, సామాజిక, నిర్మాణాత్మకమైన నైతిక విలువిద్య ఎంతో అవసరమని పలువురు విద్యావేత్తలు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థి కేంద్రంగా చట్టాలు ఉండడం వల్ల విద్యార్థులకు స్వాతంత్రం లభించినట్లు అయిపోయిందని అంటున్నారు.! పుస్తకాలతో కుస్తీలు పడే విద్య వ్యవస్థ నుంచి బ్యాగుల మోత నుంచి విద్యార్థులను బయటపడేసేందుకు అప్పటి విద్యా కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ యశ్పాల్ బారరహిత విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కూడా బార రహిత విద్యను ప్రోత్సహించే విధంగా చర్యలు చేపట్టింది. రాజీవ్ గాంధీ ప్రభుత్వం 1986లో నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్య విధానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. విద్యార్థికి అనుకూలంగా చట్టాలు చేయడం ద్వారా సరళంగా.. స్వేచ్ఛగా విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందని భావించి చట్టాలు తీసుకొచ్చినప్పటికి అనుకున్న ఆశయాలు, లక్ష్యాలు నేడు నెరవేరడం లేదు..! చైల్డ్ సెంటర్ ఎడ్యుకేషన్ తో ప్రస్తుత ఉపాధ్యాయులు నెట్టుకు రాలేక తంటాలు పడుతున్నారు.! ప్రస్తుతం విద్యార్థులు చెబితే ఉపాధ్యాయులు భయంతో వినే పరిస్తితులు ఉన్నాయంటే పరిస్థితి ఒకసారి మనం అర్థం చేసుకోవచ్చు..!

ఉపాధ్యాయుల పైన దాడులు.. విద్యార్థినులపైన వేధింపులు.!

ప్రస్తుతం ఎక్కడో ఒక చోట ఉపాధ్యాయుల విద్యార్థులకు సంబంధించిన న్యూస్ పేపర్లో, టీవీల్లో చూస్తూనే ఉన్నాం.! విద్యార్థిని లైంగిక వేదించిన కీచక ఉపాధ్యాయుడని లేదా ఉపాధ్యాయుడిపై దాడి చేసిన విద్యార్థి అని వింటూనే ఉంటున్నాం.! ఇలాంటి సంఘటనలు జరగడానికి ప్రధాన కారణం మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలేనని పలువురు విద్యావేత్తలు సూచిస్తున్నారు. విద్యార్థికి భయం భక్తి లేకపోతే సమాజాన్ని ఉద్ధరించే పౌరుడిగా ఎలా తయారవుతాడన్న వాస్తవాన్ని మర్చిపోతున్నాం.! దేశ భవిష్యత్తుకు పునాదులు వేసే పాఠశాల విద్య, పరిసరాల విద్య ఎంతో అనుసంధానం చేస్తుందన్న విషయాన్ని ఆకలింపు చేసుకోలేకపోతున్నాం..! మొక్కై వంగనిది మానై వంగునా..! సామెతను కూడా మర్చిపోతున్నాం.! ఏది ఏమైనాప్పటికీ మన విద్యా వ్యవస్థలో ఉన్న ప్రధాన లోపాలను ప్రక్షాళన చేసి భారతదేశ విద్యా వ్యవస్థను సమూలంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని, ప్రస్తుత సమాజానికి అవసరమైన చట్టాలను తీసుకువచ్చి ఆదర్శవంతమైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టినప్పుడే గురువులను సగర్వంగా సన్మానించినట్లు అవుతుందని భావిద్దాం..!

మల్దే శ్రీశైలం సీనియర్ జర్నలిస్ట్ ???

పీర్జాదిగూడలో బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలి

మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

నిజం న్యూస్ ప్రతినిధి, మేడిపల్లి,సెప్టెంబర్ 05 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలను గాలికొదిలేసిందని ఆరోపిస్తూ మేడ్చల్ నియోజకవర్గం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాడిగూడల్, మేడిపల్లి డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో విద్యారంగం పూర్తిగా కుదేలైందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే విద్యా సమస్యలను పరిష్కరిస్తామని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీలిచ్చిన కాంగ్రెస్, పాలన మొదలై ఇన్ని రోజులవుతున్నా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు కాలేజీల్లో సర్టిఫికెట్లు అందక, తల్లిదండ్రులు ఆర్థిక భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడటం తగదని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే, రాబోయే రోజుల్లో విద్యార్థి లోకంతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, జగన్ రెడ్డి, వీరమళ్ళ జగన్నాథం, శశిధర్ రెడ్డి, అశోక్, సతీష్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ రెడ్డి, సోమేశ్, అక్షిత్, వెంకట్, నారాయణ రెడ్డి, అమర్ పటేల్, తిరుమలేష్, మధు,జమీర్, కిరణ్ గౌడ్, వారికల శ్రీనివాస్, చిరంజీవి, రమేష్, కైసర్, అనిల్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద AI డేటా సెంటర్

రూ.70 వేల కోట్ల పెట్టుబడి -- 7 వేల మందికి ఉద్యోగాలు

TCS--HyperVault ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం

నిజం న్యూస్ హైదరాబాద్, సెప్టెంబర్ 5: హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ (ఉx) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టీసీఎస్ ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో శనివారం సచివాలయంలో సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్ సీఈఓ కె. కృతివాసన్, సీఓఓ ఆర్తి సుబ్రమణియన్, హైపర్ వాల్ట్ ప్రెసిడెంట్ వి. రాజన్న, హైపర్ వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) సామర్థ్యంతో ఈ అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. హైపర్ వాల్ట్ తో పాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణకు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది. అధిక సామర్థ్యమున్న కంప్యూటింగ్ వ్యవస్థలు, లిక్విడ్ కూలింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు. దేశంలోని అత్యంత అధునాతన, అతిపెద్ద ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఇది ఒకటిగా నిలవనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణకే కాకుండా దేశానికి ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు అని అన్నారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో అగ్రగామిగా ఎదుగుతోందని అభిప్రాయపడ్డారు. ఏఐ మోడల్స్, కంప్యూటింగ్ సామర్థ్యం భవిష్యత్తులో కీలక ప్రజా మౌలిక వసతులుగా మారనున్న తరుణంలో ఆ సామర్థ్యం తెలంగాణలోనే అందుబాటులో ఉండటం రాష్ట్రానికి గొప్ప ప్రయోజనమని అన్నారు. తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన టీసీఎస్ ప్రతినిధులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వం తరఫున తగిన సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. టీసీఎస్ తీసుకున్న ఈ నిర్ణయంతో తన కల నెరవేరిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆశించిన విధంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి బలమైన పునాది పడిందని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 ప్రకారం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ ప్రాజెక్టు కీలక ముందడుగు అని అభివర్ణించారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతో పాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది.

మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలి

ఏఐటీయూసీ రాష్ట్ర మహా సభ వాల్ పోస్టర్ విడుదల.

-ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ బిబి సభ్యులు పాలభిందెల శ్రీనివాస్.



నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 5: ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగవ మహాసభ సంబందించిన వాల్ పోస్టర్లు నిజాంపేట్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6,7,8 తేదీలో కరీంనగర్ లో ఏఐటీయూసీ నాలుగవ రాష్ట్ర మహా సభ నిరహిస్తున్నాము అని దానికి సంబందించిన వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల జీతం 26000/-రూపాయలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర మహా సభకు కార్మికులు పెద్ద ఎత్తున్న పాల్గొవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ రంగం నిజాంపేట్ సర్కిల్ కార్యదర్శి ఆశి. యాదయ్య, ఏఐటీయూసీ నిజాంపేట్ సర్కిల్ కన్వీనర్ పొన్నకంటి దస్తగిరి, నర్సమ్మ, మల్లమ్మ, సత్తమ్మ,కవిత, మధు, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బిగ్ అలర్ట్.. భారీగా పెరగనున్న ఉల్లిపాయ, టమాటా ధరలు! అక్కడ వర్షాలే కారణం..?

మహారాష్ట్రలోని భారీ వర్షాల వల్ల ఉల్లిపాయలు, టమాటాల పంటలు దెబ్బతిన్నాయి. దీనివల్ల సరఫరా తగ్గి, ధరలు పెరుగుతున్నాయి. జూన్ నెలలోనే టమాటా ధరలు రూ. 24 నుండి రూ. 30 కి పెరిగాయి. రాబోయే రెండు వారాల్లో రెట్టింపు కావచ్చునని అంచనా. ప్రస్తుతం కాస్త చౌకగా లభిస్తున్న ఉల్లిపాయ, టమాటాలు మరికొన్ని రోజుల్లో భారీగా ధర పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఉల్లిపాయ, టమోటా పంటలు దెబ్బతిన్నాయి. దీని కారణంగా టమాటాలు, ఉల్లిపాయల సరఫరా తగ్గింది. దీని ప్రభావం ధరలలో కనిపిస్తుంది. జూన్ లోనే టమోటా ధర రిటైల్‌లో రూ.24 నుండి రూ.30కి పెరిగింది. ఇది రాబోయే రెండు వారాల్లో రెట్టింపు అవుతుందని, నెలలో రూ.80 నుండి రూ.100కి చేరుకుంటుందని అంచనా. మరోవైపు, ఉల్లిపాయల ధరలు కూడా కిలోకు రూ.6 పెరిగాయి. రాబోయే ఒక నెలలో ఉల్లిపాయ ధర రూ.50కి చేరుకోవచ్చు. నిజానికి మే నెల రెండవ పక్షం రోజుల్లో మహారాష్ట్రలో ఉల్లిపాయ ధరలలో 20 శాతం పెరుగుదల కనిపించింది. దీని ప్రభావం దేశంలోని ఇతర మార్కెట్లలో లేదా దేశ రాజధాని ఢిల్లీలో కనిపిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఉల్లిపాయ, టమాటా రెండింటి పంట చాలా దారుణంగా ఉంది. భారీ వర్షాల ప్రభావం సరఫరాపై కూడా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో, ఉల్లిపాయ, టమాటా ధరలు మరింత పెరగవచ్చు. ఢిల్లీలో ఉల్లిపాయ, టమాటా ధరలు ఎంత పెరిగాయి. గత రెండు రోజుల్లో అంటే జూన్ 1, 2 తేదీలలో ఉల్లిపాయ, టమాటా ధరలు 40 నుండి 50 శాతం పెరిగాయి. మే 31న దేశ రాజధాని ఢిల్లీలో ఉల్లిపాయ రిటైల్ ధర కిలోకు రూ. 20 ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ. 30కి పెరిగింది. మరోవైపు, గత నెల చివరి రోజున టమాటా రిటైల్ ధర కిలోకు రూ.20గా ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ.35కి పెరిగింది.

మీరు ఐటీఆర్ ఫైల్ చేస్తున్నారా? ఈ 10 తప్పులు అస్సలు చేయకండి!

ఈ సంవత్సరం ఆదాయపు పన్ను శాఖ ఐటీఆర్ ఫారమ్‌లో అనేక మార్పులు చేసింది. వివిధ రకాల ఐటీఆర్ ఫారమ్‌లు ఉన్నాయి. వాటి నుండి మీరు మీ ఫారమ్‌ను ఎంచుకోవాలి. వ్యాపారవేత్తలకు ప్రత్యేక ఫారమ్ ఉంది. ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు సరైన ఫారమ్‌ను పూరించడం ముఖ్యం.. ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. ఈసారి ఐటీఆర్ ఫామ్‌లో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసింది. దీని కారణంగా ఐటీఆర్ ఫైలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. అందుకే ప్రభుత్వం దాఖలు చేయడానికి చివరి తేదీని జూలై 31 నుండి సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది (ఐటీఆర్ ఫైలింగ్ చివరి తేదీ). మీరు ఐటీఆర్ కూడా దాఖలు చేస్తుంటే లేదా అలా చేయాలని ప్లాన్ చేస్తుంటే, మీరు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఐటీఆర్ ఫైలింగ్‌లో ప్రజలు తరచూగా ఈ 10 తప్పులు చేస్తారు. దీని కారణంగా వారికి రీఫండ్ పొందడానికి బదులుగా నోటీసు వస్తుంది.

మహిళలకు షాక్.. భారీగా పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..!

1. తప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని నింపడం

ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు మీరు పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఇమెయిల్ ఐడి, మొబైల్ నంబర్‌తో సహా అన్ని వ్యక్తిగత వివరాలను జాగ్రత్తగా పూరించాలి. వీటిలో ఏదైనా తప్పు ఉంటే, ఐటీఆర్‌ను కూడా తిరస్కరించవచ్చు.

2. తప్పు బ్యాంక్ ఖాతా వివరాలు

మీరు రీఫండ్ క్లెయిమ్ చేయకపోయినా, మీ బ్యాంక్ ఖాతా సరైన వివరాలను అందించాలి. ఈ-ఫైలింగ్ చేస్తున్నప్పుడు మీరు మీ బ్యాంక్ పేరు, ఖాతా నంబర్, కోడ్ సరైన వివరాలను ధృవీకరించి పూరించాలి.

3. అన్ని బ్యాంకు ఖాతాల వివరాలను ఇవ్వకపోవడం

ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు తమ అన్ని బ్యాంకు ఖాతాల గురించి సమాచారం ఇవ్వని వారు చాలా మంది ఉన్నారు. ఇది చట్టవిరుద్ధమని చెబుతున్నారు నిపుణులు. పన్ను చెల్లింపుదారులు తమ అన్ని బ్యాంకు ఖాతాల గురించి సమాచారం ఇవ్వడం అవసరమని ఆదాయపు పన్ను శాఖ స్పష్టంగా పేర్కొంది.

4. డేటాలో లోపం

మీ 26% ఫారమ్‌లో ఇవ్వబడిన మీ ఆదాయంపై %ఆమ% గణాంకాలను మీ %లం=% ఫారమ్‌లో పూరించాలి. తరచుగా ప్రజలు దీనిపై శ్రద్ధ చూపరు. దీని కారణంగా వారు తరువాత సమస్యలను ఎదుర్కొంటారు.

5. తక్కువ ఆదాయాన్ని ప్రకటించడం

తక్కువ ఆదాయపు పన్ను చెల్లించడానికి ఉత్తమ మార్గం తక్కువ ఆదాయాన్ని ప్రకటించడమే అని చాలా మంది అనుకుంటారు. అటువంటి పరిస్థితిలో చాలా మంది తమ పూర్తి ఆదాయాన్ని చూపించరు. అలాగే దానిపై డబ్బు ఆదా చేస్తారు. ఉదాహరణకు, చాలా సార్లు ప్రజలు వడ్డీ లేదా మూలధన లాభాల నుండి సంపాదించిన ఆదాయాన్ని దాచడానికి ప్రయత్నిస్తారు. ఇది పన్ను ఎగవేత. ఇది చట్టవిరుద్ధం కాబట్టి అలాంటి తప్పు అస్సలు చేయకండి.

ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

నిజం న్యూస్ ప్రతినిధి, మేడిపల్లి,సెప్టెంబర్ 05 : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులందరినీ పూలబొకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు వారి వేతనాలను ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ సమక్షంలో వాలంటీర్లకు మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి వేతనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, మధు, కృష్ణయ్య, నర్సింహులు, శివరాజు, కళ్యాణ్, కృష్ణప్రసాద్, పాండు, ఉపాధ్యాయులు, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

"గురుదక్షిణ" గొప్ప ఆలోచన

రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో ఘనంగా గురుపూజోత్సవం.

అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుదక్షిణ పేరుతో పుస్తక ఆవిష్కరణ.

నిజం న్యూస్ హైదరాబాద్, సెప్టెంబర్ 5: సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురుదక్షిణ కవితా సంకలనం పేరుతో పుస్తకాన్ని ముద్రించి యూనివర్సిటీకి చెందిన జర్నలిజం విద్యార్థులు గురువులకు అంకితం చేశారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం రిజిస్ట్రార్ హనుమంతరావు మాట్లాడుతూ కేవలం వారం రోజుల్లోనే.. చక్కటి కవితలతో అందమైన డిజైన్ తో అంత మంచి పుస్తకం తీసుకొచ్చారంటే.. వీరు భవిష్యత్తులో మరెన్నో మంచి పుస్తకాలు తీసుకొస్తారని, తీసుకురావాలని ఆకాంక్షిస్తూ సంపాదకులు కొండూరి కోటి బాబు, ఎస్. కళ్యాణ్ దాస్, నాగుల అంజిబాబులను అభినందించారు. ఈ పుస్తకానికి ఆర్థిక సహకారం అందించేందుకు అంజిబాబు ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషదగ్గ విషయమన్నారు. గురువుల గొప్పదనాన్ని చాటేలా పుస్తకం ఉందని, తమ యూనివర్సిటీ విద్యార్థులు మంచి ప్రయత్నం చేశారని అభినందించారు. గురుపూజోత్సవం సందర్భంగా తనని ఇంతటి వారిని చేసిన తన గురువులను గుర్తు చేసుకుంటూ, తన అనుభవాలను వివరించారు. ఒక్కో టీచర్ లో, ఒక్కో డిఫరెంట్ టాలెంట్ ఉంటుందని తెలిపారు. నేటి కాలంలో కూడా గురువుల ప్రాముఖ్యతను గుర్తిస్తూ గౌరవించుకోవడం మంచి సంప్రదాయమని అన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరి నుంచి మనం ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటామని, మనిషి జీవితంలో ఎందరో గురువులు ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థుల అభిప్రాయాల్ని, వాళ్లకు తెలిసిన విషయాల్ని చెప్పే అవకాశం ఇస్తూ, టీచర్ కూడా విద్యార్థుల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. తెలుగు యూనివర్సిటీ విద్యార్థులతో పాటు, తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు 60 మంది కవులు గురువుల గొప్పదనం చాటుతూ చక్కటి కవితలను ఈ పుస్తకంలో అక్షరీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అధ్యాపకులను సత్కరించారు.

అంజిబాబు ఫౌండేషన్ కు అభినందనలు

విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన గురుదక్షిణ కవితా సంకలనానికి ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన అంజిబాబు ఫౌండేషన్ ను రిజిస్ట్రార్ హనుమంతరావు అభినందించారు. మున్ముందు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని సీఈవో ఫౌండర్ అంజిబాబుకు సూచించారు.

త్రిమూర్తుల గురుదక్షిణ అభినందనీయం

జర్నలిజం విభాగం తరఫున సీనియర్ అధ్యాపకురాలు షేక్ హసీనా మాట్లాడుతూ.. గురుదక్షిణ కవితా సంకలనానికి సంపాదకులుగా వ్యవహరించిన త్రిమూర్తులు కోటి బాబు, అంజిబాబు కళ్యాణ్ ల కృషి అభినందనీయం అన్నారు. త్రిమూర్తులుగా అభివర్ణించారు. మంచి కార్యక్రమానికి అధ్యాపకుల సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రధాన సంపాదకులు కోటి బాబు మాట్లాడుతూ గురుదక్షిణ పుస్తకం తీసుకువచ్చేందుకు మమ్మల్ని ప్రోత్సహించిన వీసీ, రిజిస్ట్రార్, జర్నలిజం విభాగం శాఖాధిపతి, అధ్యాపకులకు, గురువుల గొప్పతనాన్ని చాటుతూ కవితలు రాసిన కవులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంజిబాబు ఫౌండేషన్ సీఈఓ, నాగుల అంజిబాబు మాట్లాడుతూ అంజిబాబు ఫౌండేషన్ ద్వారా చేస్తున్న మొదటి కార్యక్రమం గురుపూజోత్సవం రోజు జరగటం ఆనందదాయకమని, తన విద్యావంతుడు కావటానికి సహకరించిన గురువులందరికీ తాను సమర్పించే గురుదక్షిణగా, ఈ గురుదక్షిణ పుస్తకానికి అంజిబాబు ఫౌండేషన్ సహకరించటం తను తన గురువులకు సమర్పించే గురుదక్షిణ అని తెలియజేశారు. సంపాదకుడు కళ్యాణ్ దాస్ మాట్లాడుతూ ఈ గురుదక్షిణ కవితా సంకలనానికి సంపాదకుడుగా ఉండటం గర్వకారణమని, గురుదక్షిణకు స్వల్ప కాలంలోనే విశేష స్పందనతో కవులు స్పందించి కవితలు రాసి పంపటం, గురుదక్షిణ రోజే, పుస్తకాన్ని ఆవిష్కరించాలని లక్ష్యంతో శ్రమించామని, కవితలు రాసిన కవులందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ వందన సమర్పణతో ముగించారు. ఈ కార్యక్రమంలో సంగీత విభాగం ఆచార్యులు బి. రాధ, ఓ. విజయ్, జర్నలిజం, తెలుగు ఇతర విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

రాష్ట్రవ్యాప్తంగా 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ, తస్మై శ్రీ గురవే నమః"

నిజం న్యూస్ హైదరాబాద్ సెప్టెంబర్ 5: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నందు నిర్వహించిన 'భారతరత్న' డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి, ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో అలరించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో... రాష్ట్ర వ్యాప్తంగా 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని ఈ సందర్భంగా సన్మాన పత్రం, మెమెంటో, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, బక్కని నర్సింహులు మాట్లాడుతూ... ఉపాధ్యాయ దినోత్సవం మరియు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అయిన సెప్టెంబర్ 5వ తేది పవిత్రమైన రోజు. మనిషికి అజ్ఞానం అనే చీకటిని తొలగించి వెలుగును ఇచ్చేది విద్య. సర్వంచ్ నుంచి ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి వరకు వారివారి అభివృద్ధిలో ఉపాధ్యాయులదే ప్రముఖ పాత్ర. విద్యా విధానంలో భారతదేశంలోనే మొట్టమొదటి ఆశ్రమ పాఠశాలను ప్రారంభించిన మహానీయుడు ఎన్టీఆర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ఈ ఆశ్రమ పాఠశాలలను అన్ని నియోజకవర్గాలకు విస్తరింపజేశారు. అందరికీ విద్య అనే చట్టాన్ని కూడా చంద్రబాబు తీసుకొచ్చారు. చదువుల పండగను ప్రారంభించారు. మధ్యాహ్న భోజన పథకాలను షాద్‌నగర్‌లో ప్రారంభించారు. 74.59 లక్షల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, హైస్కూల్ విద్యార్థినులకు 2 లక్షల సైకిళ్లను పంపిణీ చేసి చదువులను చంద్రబాబు పెద్ద ఎత్తున ప్రోత్సహించడం జరిగింది. టీడీపీ హయాంలో దాదాపు ఏడాదికి ఒకటి చొప్పున 11 డీఎస్సీ నోటిఫికేషన్లు జారీ చేసి, వీటి ద్వారా లక్షా 46 వేల ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది. చంద్రబాబు ప్రవేశపెట్టిన బ్యాక్ టు స్కూల్ కార్యక్రమం తెలంగాణ ప్రాంతంలో మధ్యలో చదువుమానేసిన పేదలకు చాలా ఉపయోగపడింది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున తెలంగాణ ప్రాంతంలో 560 మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నది. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ అభినందనలు తెలియజేశారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నిర్ణయం మేరకు మనమందరం తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేద్దామని అన్నారు. పొలిట్‌బ్యూరో సభ్యులు, అరవిందకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలను తెలియజేశారు. జన్మనిచ్చిన తల్లి మొదటి ఉపాధ్యాయురాలు. ఉపాధ్యాయుడిది తల్లి స్థానం. అటువంటి ఉపాధ్యాయులను సత్కరించుకోవడం మా అదృష్టం. 22 సంవత్సరాలుగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయినా, ప్రాంతీయ తత్వంతో తెలంగాణలో పార్టీని ఇబ్బందులకు గురి చేశారు. అయినా గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులను గౌరవించుకుంటున్నాం. ఉపాధ్యాయుల ద్వారా సరైన శిక్షణ పొందిన విద్యార్థుల వల్లనే గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది. సర్వేపల్లి రాధాకృష్ణ గారు జన్మించి 138 సంవత్సరాలు అవుతున్నా ఆయన జయంతిని జరుపుకుంటున్నామంటే దానికి కారణం ఆయన ఉపాధ్యాయులుగా చేసిన సేవలే. తెలుగుదేశం పార్టీ రాకముందు పేదలు చదువుకోవాలంటే చాలా కష్టంగా ఉండేది. ఎన్టీఆర్, చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ పాలనలో విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారు. చంద్రబాబు హైటెక్ సిటీని నిర్మించి అంతర్జాతీయ ఐటీ కంపెనీలను హైదరాబాదుకు తీసుకొచ్చి సైబరాబాద్ నగర నిర్మాణానికి దోహదపడ్డారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పది సంవత్సరాలు పాలించిన పాలకులు తమ కుటుంబ ఆస్తులను పెంచుకున్నారు. తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చేసిన తెలుగుదేశం పార్టీని ఆంధ్రా పార్టీ అని ఇప్పటికీ ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముంది. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ... ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం చాలా ఆనందదాయకం. ఉపాధ్యాయులుగా, భారత జాతీయోద్యమంలో పాల్గొన్న వ్యక్తిగా, రాయబారిగా, తత్వవేత్తగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా చిరస్మరణీయమైన సేవలు అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నిజమైన భారతరత్న. స్వామి వివేకానంద భారతీయ ఆధ్యాత్మిక విప్లవ వీచిక అయితే... డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారతీయ తాత్విక విప్లవ వీచిక. దేశభవిష్యత్తు విద్యార్థులు, యువత చేతుల్లో ఉంది. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పవిత్ర కార్యం ఉపాధ్యాయులది. ఆ ఉపాధ్యాయులే నిజమైన జాతి నిర్మాతలు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు. ఉపాధ్యాయులకు సంబంధం లేని వ్యవస్థ సమాజంలో ఏదీ లేదు. అటువంటి ఉపాధ్యాయులను సన్మానించుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నాం. జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ మాజీ సభ్యులు, బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... గతంలో విద్యార్థులు చదువుకున్నారు. ఇప్పుడు చదువును కొంటున్నారు. ఆనాడు పాఠశాలల్లోని పిల్లలను సొంత బిడ్డలుగా ఉపాధ్యాయులు భావించి బాధ్యత తీసుకునేవారు. ఎన్టీఆర్ అడుగు జాడల్లో చంద్రబాబు నడుస్తున్నారు. నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా విద్యను ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షులు, సామ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆలోచనలను ఆచరణలో పెట్టిన వ్యక్తి ఎన్టీఆర్ అయితే నేడు చంద్రబాబు నాయుడు. చంద్రబాబు విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ఒక ఇంటిలో ఒక విద్యావంతుడు ఉంటే అతను ఆ కుటుంబానికే కాకుండా దేశానికి ఉపయోగపడతాడనే భావంతో చంద్రబాబు విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షులు మంజూ వెంకట రాజం గౌడ్, అజ్మీరా రాజునాయక్, మల్కాజిగిరి పార్లమెంట్ పార్టీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్, నెల్లూరి దుర్గాప్రసాద్, సైదేశ్వర్ రావు, ఎంపిపి రమేష్‌బాబు కూడా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు.. జాతీయ పార్టీ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కాట్రగడ్డ ప్రసూన, కాణిపాకం దేవస్థానం పాలకమండలి సభ్యులు శ్రీపతి సతీష్, గోపి, పోలంపల్లి అశోక్, వెలివెల దుర్గాప్రసాద్, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, సంధ్యపోగు రాజశేఖర్, సుభాషిణి, యాదిలాల్, నాగేంద్రబాబు, రాఘవులు, జగదీష్ తదితర నాయకులతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగింది.

ఏథర్ రిజ్టా రికార్డు.. విడుదలైన ఏడాదికే లక్ష యూనిట్ల అమ్మకాలు



భారతదేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విప్లవానికి నాంది పలికిన ఏథర్ ఎనర్జీ, ఇప్పుడు మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. వారి సరికొత్త ఫ్యామిలీ స్కూటర్ 'రిజ్టా', మార్కెట్లోకి అడుగుపెట్టిన కేవలం ఒక్క సంవత్సరంలోనే లక్ష యూనిట్లకు పైగా రిటైల్ అమ్మకాలు సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. ఏప్రిల్ 2024లో విడుదలైనప్పటి నుంచి, రిజ్టా దేశవ్యాప్తంగా కుటుంబ వినియోగదారుల ఆకట్టుకుంటూ ఏథర్ మార్కెట్ వాటాను అమాంతం పెంచింది. ఇదేలా సాధ్యమైంది? రిజ్టా ప్రత్యేకతలు ఏమిటి? తెలుసుకుందాం. భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారు ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ నుండి శుభవార్త. వారి ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా, మార్కెట్లోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే లక్ష యూనిట్ల రిటైల్ అమ్మకాల మైలురాయిని అధిగమించినట్లు ప్రకటించింది. ఏప్రిల్ 2024లో విడుదలైనప్పటి నుండి, దేశవ్యాప్తంగా కుటుంబ వినియోగదార్ల నుండి రిజ్టాకు విశేష ఆదరణ లభించింది. ఈ అద్భుత స్పందన ఏథర్ మార్కెట్ వాటా గణనీయంగా పెరగడానికి దోహదపడింది. ఈ విజయవంతమైన ప్రయాణం గురించి ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్నీత్ ఫోకెలా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "రిజ్టాతో లక్ష యూనిట్ల మైలురాయిని చేరుకోవడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. భారతీయ కుటుంబాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన రిజ్టా, మా వ్యాపార పరిధిని విస్తరించడంలో, మరింత మంది కస్టమర్లతో అనుసంధానం కావడంలో కీలక పాత్ర పోషించింది. ఇది కుటుంబ స్కూటర్‌కు అవసరమైన అన్ని అంశాలను కలిగి ఉంది: ఏథర్ ప్రత్యేకత అయిన గొప్ప డిజైన్‌తో కూడిన విశాలమైన, సౌకర్యవంతమైన సీటు, తగినంత స్టోరేజ్, మెరుగైన భద్రతా ఫీచర్లు, ఇంకా రోజువారీ ప్రయాణాలను సులభతరం చేసే విశ్వసనీయత. మార్కెట్లోకి వచ్చిన ఒక సంవత్సరంలోపే, రిజ్టా పలు రాష్ట్రాల్లో మా మార్కెట్ వాటాను గణనీయంగా పెంచింది. ఇది మా వినియోగదారుల నమ్మకాన్ని విస్తరింపజేసి, గతంలో మా ఉనికి తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను వేగవంతం చేసింది" అని వివరించారు.

రిజ్టా విజయానికి దోహదపడిన అంశాలు

ఏథర్ నుండి వచ్చిన మొదటి కుటుంబ స్కూటర్ అయిన రిజ్టా, ఏథర్ ఉత్పత్తి శ్రేణిని విస్తరించింది. ఇది దేశంలోని అధిక శాతం వినియోగదార్ల విభాగానికి సేవ చేయడంలో బ్రాండ్ పాత్రను పోషించింది. ఆర్థిక సంవత్సరం 2025 రెండవ త్రైమాసికంలో డెలివరీలు ప్రారంభమైన తర్వాత, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి కీలక రాష్ట్రాల్లో ఏథర్ మార్కెట్ వాటా గణనీయంగా పెరిగింది. విడుదలైన నాటి నుండి, చాలా మంది అమ్మకాల్లో దాదాపు 60% వాటాను ఇది దక్కించుకుంది. స్మార్ట్ టెక్నాలజీ, సౌకర్యంతో కూడిన రోజువారీ వినియోగాన్ని సమతుల్యం చేసే అత్యాధునిక ఫీచర్ల ద్వారా ఇది వాహనదార్ల మనసు గెలుచుకుంది. అంతేకాకుండా, వాహన్ డేటా ప్రకారం, రిజ్టా, ఏథర్ 450 సిరీస్‌లు కలిసి ఏథర్‌ను దక్షిణ భారతదేశంలో ఒ1 బ్రాండ్‌గా నిలపడానికి సహాయపడ్డాయి.

భద్రత, సౌకర్యవంతమైన ఫీచర్లు

రైడింగ్ సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, రిజ్టా అనేక భద్రత, కనెక్ట్ చేసిన ఫీచర్లను అందిస్తుంది. వీటిలో 56 లీటర్ల అండర్-సీట్ స్టోరేజ్, విశాలమైన, సౌకర్యవంతమైన సీటు, ఇంకా అనుకూలమైన ఫ్లోర్‌బోర్డ్ ఉన్నాయి. స్కిడ్‌కంట్రోల్ అనే ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్ ఇది కంకర, ఇసుక, నీరు లేదా నూనె వంటి తక్కువ ఘర్షణ ఉన్న ఉపరితలాలపై టైర్ పట్టు కోల్పోకుండా మోటార్ టార్క్‌ను నియంత్రిస్తుంది రిజ్టాలో కొత్తగా ప్రవేశపెట్టారు. ఇతర భద్రతా లక్షణాలలో ఫాల్ సేఫ్ కూడా ఉన్నాయి, ఇది స్కూటర్ పడిపోయినప్పుడు, ఫాల్ బ్యాక్ అలర్ట్ ఉన్నాయి. ఇది స్కూటర్ కదలికలను గుర్తించే యుజమానికి తెలియజేస్తుంది. మీరు అకస్మాత్తుగా బ్రేకులు వేసినప్పుడు వెనుక ఉన్న వాహనానికి హెచ్చరించడానికి టెయిల్ లైట్లను వేగంగా వెలిగించే ఎమర్జెన్సీ స్టాప్ సిగ్నల్ కూడా రిజ్టాకు ఉంది. అదనంగా, ఏథర్‌స్టాక్ 6 లో భాగమైన సాఫ్ట్‌వేర్ ఆధారిత 'లైవ్ లొకేషన్ షేరింగ్' ఫీచర్ ద్వారా రైడర్లు కేవలం కొన్ని క్లిక్‌లతో తమ స్థానాన్ని ముందుగా ఎంచుకున్న కాంటాక్ట్‌లతో పంచుకోవచ్చు. ఇది అత్యవసర పరిస్థితుల్లో భద్రతను పెంచుతుంది. సులభమైన నావిగేషన్ కోసం డాష్‌బోర్డ్ పై గూగుల్ మ్యాప్స్ కూడా ప్రదర్శితమవుతాయి.